క్లుప్తంగా

'బ్రిజ్‌భూషన్‌ను తక్షణమే అరెస్టు చేయాలి'

టెక్కలి: రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోకర నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన రెజ్లర్లను వేధింపులకు గురి చేసిన వ్యక్తిపై, చర్యలు తీసుకోవడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెజ్లర్లకు న్యాయం జరగాలన్నారు.

నవధాన్యాల కిట్లు పంపిణీ



నవధాన్యాల కిట్లు అందిస్తున్న ప్రకృతి వ్యవసాయ సలహాదారులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని పాయితారి రైతు భరోసా కేంద్రంలో రైతులకు రాయితీపై విత్తనాలతో పాటు నవ ధాన్యాల కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఖరీఫ్ ప్రణాళిక 2023–24 ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి నవధాన్యాలు సద్వినియోగపరచుకోవాలని ప్రకృతి వ్యవసాయ పీఆర్పీ జాడు తులసయ్య అన్నారు. రసాయనిక ఎరువులు వాడరాదని, సేంద్రియ ఎరువుల వలన పంట దిగుబడితో పాటు ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు జె.దీక్షత్, ఐసీ ఆర్పీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి



విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: రైతుల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో పలువురు రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మాళి రాము, ఎంపీటీసీ పంకు రామం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు



వాగ్దేవిని సత్కరిస్తున్న గ్రామస్తులు

కాశీబుగ్గ: నీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 30వ వార్డు ఉదయపురానికి చెందిన డొక్కరి వాగ్దేవిని ఆ గ్రామస్తులు శుక్రవారం సత్కరించారు. నీట్ ఫలితాల్లో ఆమె 581 మార్కులు సాధించి ఆలిండియాలో 18 వేల ర్యాంక్ సాధించింది. కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు, అంబటి కృష్ణమూర్తి, డొక్కరి శంకర్, సప్ప నవీన్, వంకల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'



మట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని మెప్మా కార్యాలయంలో 10వ వార్డుకి చెందిన ఇందిరమ్మ, 11వ వార్డుకి చెందిన మహాలక్ష్మి, 17వ వార్డుకి చెందిన ప్రసన్నాంజనేయ, అక్షయ మహిళా సంఘాలతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల కోసం ప్రభుత్వ అందజేస్తున్న వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, రుణమాఫీ, వైఎస్సార్ చేయూత వంటి పథకాల గురించి అవగాహన కల్పించారు. అర్హత గల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆర్పీలకు సూచించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జానకిరామారావు, మెప్మా సీవోలు బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్తుకు సన్మానం



ఎమ్మెల్సీ నర్తు రామారావును సత్కరిస్తున్న దృశ్యం

కవిటి: ఎమ్మెల్సీ నర్తు రామారావును లండారి పుట్టుగ పంచాయతీ మహిళా సంఘాల సభ్యులు, వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, పీఎం తిలక్, ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, బదకల భాస్కరరావు, నర్తు అశోక్, మామిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి సీదిరి అప్పలరాజు
- విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' అవార్డులు

కాశీబుగ్గ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిభకు పెద్దపీట వేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయిలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పేదింటి విద్యార్థులు పెద్ద చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని తెలియజేశారు. ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో తిరుమల చైతన్య, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, ఎంపీపీ డొక్కరి దానయ్య, నాయకులు డబ్బీరు భవానీశంకర్, శిష్టు గోపి, గుజ్జు జోగారావు, గౌరీ త్యాడి, బమ్మిడి సంతోష్, రోణంకి శ్రీనివాసరావు, ఎంఈవో శ్రీనివాసరావు, ఉంగ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: అవార్డులను తీసుకున్న విద్యార్థులతో నాయకులు, ఉపాధ్యాయులు

నందిగాం: ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల్లో ఆహ్లాదకరమైన పోటీతత్వం పెరగాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం యర్నాగుల హరిబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సనపల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని అక్కుపల్లి గురుకుల పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం.పాపారావు చేతులమీదుగా ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే డోకులపాడు గ్రామానికి చెందిన విద్యార్థులకు సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కె.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అవార్డులను అందించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వడ్డి కరుణాకర్, పీఎంసీ చైర్మన్ రత్నాల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: విద్యార్థులను సత్కరిస్తున్న సర్పంచ్ బాలరాజు

కోటబొమ్మాళి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగనన్న ఆణిముత్యాలు అవార్డులను ప్రిన్సిపాల్ ఇందిరాకుమారి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో లెక్చరర్స్ ఎం.సూర్యనారాయణ, పట్నాయకుని రాజాసురేష్, టి.సంతోషి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని అమలపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సర్పంచ్ దున్న రత్నం బాలరాజు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాఘవదాసు, పీఎంసీ చైర్మన్ కర్ని లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురం కండ్రావార్డు ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ నర్తు ప్రసాదరావు యాదవ్, కార్యదర్శి నీలాపు శ్రీనివాసరావు, హెచ్‌ఎం భాస్కర్ పాడీ, ఎస్ఎంసీ చైర్మన్ గౌరోహరి బెహరా, రామచంద్ర బెహరాలు పాల్గొన్నారు.

నందిగాం: మండలంలోని దిమ్మిడిజోల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని రాజపురం బాలుర ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎం.తులసీబాయ్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



కవిటి: విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న కళాశాల సిబ్బంది



నందిగాం: విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడులో ప్రోత్సాహకాలు అందిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో ప్రశంసాపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్ పాపారావు



నందిగాం: విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం

నష్ట ప్రభావిత ప్రాంతాల పరిశీలన

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతంలో ఈదురు గాలులకు రెండు రోజుల క్రితం గొల్లలపాలెం, లొహరిబంద, కొత్తూరు, అంబుగాం, లింబుగాం, అంబుగాం–బొడ్లూరు, దున్నవూరు తదితర గ్రామాల్లో కొబ్బరి, జీడి, మామిడి, అరటి, మునగ నేలకొరిగాయి. దీంతో ఈ ప్రాంతాలను ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ తదితరులు శుక్రవారం పరిశీలించారు. నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు కోరారు. తిత్లీ తుఫాను లాంటి పెనుగాలులు వీచాయని, తోటల్లో వేసుకున్న కొన్ని షెడ్లు కూలిపోయాయని, గ్రామాల్లో రేకులు ఇళ్లు ఎగిరిపోయాయని తెలిపారు. అనంతరం ఉద్యానవనశాఖాధికారి శంకర్ దాసు మాట్లాడుతూ నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. లొహరిబంద, అంబుగాం, దున్నవూరు పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలకు ఈదురు గాలులతో నష్టం జరిగిందన్నారు. ప్రాథమిక నష్టం అంచనాలను జిల్లా ఉద్యావనశాఖాధికారి ఆర్.వి.వి.ప్రసాద్‌కు తెలియజేస్తామన్నారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో నష్టం అంచనా వేయడానికి సిబ్బందితో బృందాలు ఏర్పాటు సర్వే చేయిస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తిచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ కార్యదర్శి రాపాక శేషగిరిరావు, పార్టీ నాయకులు కొరికాన వల్లభరావు, గౌరకల పాపారావు, తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకర్‌దాస్, ఎంఆర్ఐ సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



నష్టాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అంకితభావంతో పనిచేయాలి



నియామక పత్రాలు అందజేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్త, సహాయకుల పోస్టుల్లో నూతనంగా నియామకమైనవారు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, ఐసీడీఎస్ పీవో శార్వాణి, చిన్ని జోగారావు, సర్లాన బైరాగి, కణితి నారాయణమూర్తి, తమిరె దేవేంద్ర, కూన శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- నారాయణపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

మందస: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ గౌరకల పార్వతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంత్రి సీదిరి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ కుటుంబాన్ని నవరత్నాల పథకాలతో ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ఉద్దాన ప్రాంతాన్ని ఆదుకుంటున్నామని తెలియజేశారు. ప్రధానంగా ఉద్దానాన్ని పీడిస్తున్న కిడ్నీ వ్యాధికి గల మూల కారణాలను కనుక్కోవడానికి కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని నిర్మించి, పూర్తి చేసే దశకు తీసుకువచ్చామన్నారు. కిడ్నీవ్యాధికి నీరు ఒక కారణంగా భావించి, శుద్ధ జలాన్ని ప్రతీ ఇంటికీ అందించే ఏర్పాట్లు పూర్తి చేయడానికి సిద్ధమవుతున్నామని తెలియజేశారు. అనంతరం నారాయణపురంలో పూర్తయిన నాడు–నేడు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, మండల యువజన విభాగ అధ్యక్షుడు మడియా రామకృష్ణ, డాక్టర్ వైఎస్సార్ హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మీనారాయణ, గౌరకల కేశవరావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.విజయలక్ష్మి, వ్యవసాయాధికారి నాగరాజు, సీడీపీవో కె.వసుంధరాదేవి, పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకర్‌దాసు, ఏఈలు కణితి కృష్ణారావు, గారరామ్మోహనరావు, జి.ప్రసన్నకుమార్, ఏపీవో బి.వి.హరికృష్ణ, ఏపీఎం గొడబ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పనులు సకాలంలో పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: రూర్బన్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. మండలంలో చేపట్టిన, చేపడుతున్న రూర్బన్ పనులను జిల్లాస్థాయి బృందం సభ్యులు శుక్రవారం పరిశీలించారు. పనులు పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశంలో డీఈ విజయరాజ్, ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, ఇంజినీరింగ్ అధికారులు అప్పలసూరి, గురుమూర్తి, ధనుంజయ్, రమేష్ పాల్గొన్నారు.

జేవీకే కిట్లు పంపిణీ



నందిగాం: పెంటూరులో జేవీకే కిట్లు అందజేస్తున్న జయరాం



కోటబొమ్మాళి: కొత్తపల్లి హైస్కూల్‌లో...



కోటబొమ్మాళి: పాకివలస ఎంపీపీ పాఠశాలలో...



ఇచ్ఛాపురం: జేవికే కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి



మందస: బహడపల్లి ఉన్నత పాఠశాలలో...

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లను శుక్రవారం ఉత్సాహంగా పంపిణీ చేశారు. వరుసగా నాలుగో విడత అందజేసిన కిట్లను విద్యార్థులు వినియోగించుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వక్తలు సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమవుతోందని పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

గడప గడపకూ సంక్షేమం

- వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి
- మలగాం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం

సంతబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని మలగాం పంచాయతీ ఉదయపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, సమస్యలు తెలుసుకోవడంతో పాటు నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ఎంతమేర లబ్ధిచేకూరిందో వివరించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను దాదాపుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని తెలియజేశారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సురాడ వెంకటేష్, కొండయ్య, సవరయ్య, ఎం.రమణమూర్తి, పి.మేనకేతనరెడ్డి, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

రక్తదాతలే ప్రాణదాతలు

- సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: రక్త దాతలే ప్రాణ దాతలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ రక్తదానం దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. డివిజన్ పరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు యువతీ, యువకులు 255 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి తదితరులు రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ కె.భాస్కరరావు, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో ఎస్.అనురాధ, తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియ, ఎంపీడీవో హెచ్.వి.రమణమూర్తి, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎస్.సూర్యారావు, జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య, సిబ్బంది సునీత, నాయకులు పి.రాజా, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పశంసా పత్రాలు అందజేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, దువ్వాడ వాణి తదితరులు

సంక్షిప్తంగా...

నిరుపేద కుటుంబానికి ఆపన్నహస్తం

కవిటి: మండలంలోని బొగిడియాపుట్టుగకు చెందిన చెన్నూరు జగన్నాథరావుకు కంటి దృష్టి సమస్య ఏర్పడింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో టెక్కలి అభయం సేవా సంఘం ఆపన్నహస్తం అందించింది. సంస్థ తరపున సభ్యుడు సీహెచ్ కృష్ణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు.

బాలల భవితకు అందరి భాగస్వామ్యం

ఇచ్ఛాపురం రూరల్: బాలల భవితకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని సర్పంచ్ ఆశి సులోచనారెడ్డి అన్నారు. మండలంలోని లొద్దపుట్టి అంగన్‌వాడీ కేంద్రంలో 'జన భగీదారీ' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట హేమలత, పాల్గొన్నారు.

సచివాలయం పరిశీలన

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 1వ వార్డు మొగిలిపాడు సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ నాగేంద్రకుమార్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం జరగనున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షించారు. వారితో పాటు వార్డు కౌన్సిలర్ దున్న నిర్మల, వార్డు ఇన్‌చార్జి దున్న సత్యం ఉన్నారు.

సుబ్రహ్మణ్య కశ్యప్‌కు సత్కారం

కాశీబుగ్గ: ఇటీవల ఆస్ట్రాలజీలో డాక్టరేట్ అందుకున్న సుబ్రహ్మణ్య కశ్యప్‌ను పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్న పలాస సత్యసాయి మందిరంలో సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో సత్యసాయి సమితి కన్వీనర్ జోకి జగదీష్, జామి చిరంజీవ శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'వంద రోజుల పని దినాలు కల్పించాలి'

ఇచ్ఛాపురం రూరల్: జాబ్ కార్డు ఉన్నవారికి వంద రోజుల పని దినాలు కల్పించేందుకు ఉపాధి సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, మేట్‌లతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మేట్‌లు మస్టర్లు వేసే సమయంలో జాగ్రత్త వహించాలని, సంఘాలను సమన్వయం చేసుకుంటూ పనులు సంతృప్తికరంగా జరిగేటట్లు చూడాలని సూచించారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

సోంపేట: కవిటి మండలంలోని సీహెచ్ కపాసుకుద్ది గ్రామానికి చెందిన మత్స్యకార యువకులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సోంపేట మండల మత్స్యకార వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బారువ గ్రామంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మత్స్యకార యువతకు ఉద్యోగాలు పేరిట ఆశ చూపి, డబ్బులు వసూలు చేసినవారు ఎంతటివారైనా విడిచిపెట్టేది లేదన్నారు. మత్స్యకార వైఎస్సార్‌సీపీ నాయకులు బట్టి మాధవరావు, బైపల్లి రామారావు, అమర లోకనాథం పాల్గొన్నారు.